ఒకప్పుడు ఈ నేలపై ఏవేవో వింతజీవులు సంచరించాయన్న ఆలోచన ఆనందాన్నిస్తే ఈ జీవులు అంతరించాయన్న ఆలోచన ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇంకా ఏయే రహస్యాలు ఈ గ్రహంలో దాగున్నాయో కనుక్కోవాలని ఆతృతగా ఉంది. కానీ వెనక్కు తిరగక తప్పలేదు.

★ ★ ★

"ఇంటి నుంచి ఏమైనా సందేశాలొచ్చాయా?"

ప్రోటీన్ సూట్‌ను ఛార్జింగ్‌కి పెట్టి వైరస్ బబుల్ ప్రక్షాళనతో శరీరంలోకి ఏవైనా నూతన వైరస్‌లు ప్రవేశించాయో లేదోనని పరిశీలన పూర్తిచేసుకుని విశ్రాంతి తీసుకుంటూ అడిగాడు అద్వయిత్.

"లేదు. అదొక్కటే మన ప్రయోగంలో విజయవంతం కాని అంశం"

"ఏం? మన గ్రహం నుంచి స్పందనలేవీ అందడం లేదా?" అడిగాడు ఆధ్యాత్మిక్.

"మనం ఈ గ్రహం మీద దిగినప్పటినుంచీ కాన్‌టాక్ట్ చేయాలని ప్రయత్నిస్తూనే ఉన్నాను. కానీ లాభం లేదు" పెదివి విరిచింది అఖిల.

"మన రీడింగ్స్ ఫలితాలు తెలిశాయా?" ఆతృతగా అడిగాడు అద్వయిత్.

అఖిల రోబో మీట నొక్కింది.

రోబో గబగబా చెప్పడం ఆరంభించింది.

"ఈ గ్రహంలో ఒకప్పుడు అభివృద్ధి చెందిన నాగరికతలు ఉండేవి. ఈ గ్రహం వైజ్ఞానిక శాస్త్రంలో ఎంతో అభివృద్ధి చెందింది. అంతరిక్షయానం చేసే వారీ జీవులు. కానీ వాతావరణం వేడెక్కడం వల్ల వృక్షాలు నాశనమైపోయి గ్రహం నివశించడానికి అననుకూలమైంది. జీవులు నశించాయి" నిర్భావంగా చెప్తూ పోయింది రోబో.

కానీ అది వింటూంటే అఖిల, ఆధ్యాత్మిక్, అద్వయిత్‌ల మనస్సుల్లో అనేక వింతభావనలు సుళ్ళు తిరగసాగాయి.

"నువ్వు మాకోసం... ఇక్కడి జీవులు ఎలా ఉండేవారో చిత్రం గీయగలవా?" ఆశగా అడిగింది అఖిల.

"డాటా సంపూర్ణంగా లేదు. కానీ ప్రయత్నిస్తాను. కాస్త సమయం కావాలి" చెప్పింది రోబో.


రోబో మాటలు వింటూ వెనక్కు వాలాడు అద్వయిత్.

"నిజంగా... మనం ఎంత దూరం, ఎన్నో ప్రమాదాలను దాటుకుని వెతు

## లవ్లీ ఐస్



తారలు తాము ధరించే దుస్తుల విషయంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తారు. అందాల తార ఐశ్వర్యరాయ్ కొత్త చిత్రం 'ధూమ్-2'లో బికినీతో దర్శనం ఇవ్వబోతోందన్న గుసగుసలు విన్పిస్తున్నాయి. అయితే దర్శకుడు సంజయ్ గాఢ్వీ మాత్రం ఈ గుసగుసల్ని కొట్టిపారేస్తున్నాడు. 'ఐశ్వర్యారాయ్ అలాంటి డ్రెస్సులకి ఎలా ఒప్పుకుంటుందనుకుంటున్నారు?' అని ప్రశ్నిస్తున్నాడు. ఇదిలా ఉంటే అది చోప్రా మాత్రం ఐశ్వర్యారాయ్‌తో ఫోటో సెషన్ ఏర్పాటుచేశారట. అందులో కూడా ఆమె వేసుకున్న డ్రెస్‌లు సెక్సీగా ఉన్నాయని వినికిడి.




## కథాంశాలన్నీ వాస్తవాలే!

ఈ కథలో ప్రస్తావించిన అనేక అంశాలు వాస్తవాలే. ప్రోటీన్ సూట్ తయారుచేయాలన్న ఆలోచన ఉంది. కానీ ఆ దిశలో ప్రయోగాలు ఇంకా ఆరంభం కాలేదు. డిఎన్ఎ స్వరూపాన్ని సంపూర్ణంగా అవగాహన చేసుకున్న తర్వాత ఈ ప్రయోగాలు ఆరంభమవుతాయి. ఐన్‌స్టీన్ సూత్రాలను విశ్లేషిస్తూ నాథాన్ రోసెన్ అనే శాస్త్రవేత్త 1930లో బ్లాక్‌హోల్‌ల గురించి ఊహించాడు. ఈ సరిహద్దును ఐన్‌స్టీన్-రోసెన్ బ్రిడ్జి అంటారు. 1985 వరకూ ఈ అంశాన్ని ఎవరూ సీరియస్‌గా పట్టించుకోలేదు. 1980 ప్రాంతాలలో కాల్టెక్ శాస్త్రవేత్తలు వార్మ్‌హోల్స్ ఊహ మాత్రమే కాదని నిరూపించడంతో ఈ ఆలోచన స్థిరపడింది. ప్రస్తుతం వార్మ్‌హోల్స్ స్వరూపం గ్రహించేదిశలో ప్రయోగాలు జరుగుతున్నాయి. మొట్టమొదటిసారి 1967లో జోసెలిన్ బెల్ బెర్నెల్ అనే శాస్త్రవేత్త పల్సార్‌ల ఉనికిని నిరూపించాడు. మొట్టమొదటి మిల్లి సెకండ్ పల్సార్ పిఎస్ఆర్ 1937ప్లస్211ను 1982లో కనుగొన్నారు. దీని పీరియడ్ 1.56 మిల్లీ సెకండ్లు. అంటే సెకనుకు 642 మార్లు భ్రమిస్తుందీ నక్షత్రం. మన గేలాక్సీలో కూడా 30 మిల్లీ సెకండ్ పల్సార్లు ఉన్నట్టు 1994లో శాస్త్రవేత్తలు కనుగొన్నారు. 1974లో ఫిజికల్ రివ్యూ డి అనే పత్రికలో టైమ్‌ట్రావెల్ గురించి ఫ్రాంక్ టిప్లర్ అనే శాస్త్రవేత్త శాస్త్రాధారంగా నిరూపించాడు. ఈయన ప్రకారం 100కిలోమీటర్లు పొడవున్న 10కిలోమీటర్ల వెడల్పు ఉన్న సిలిండర్‌లో ఒక న్యూట్రాన్ నక్షత్రంలో ఉండేంత పదార్థాన్ని కుదించి మిల్లీసెకనుకు రెండుమార్లు తనచుట్టూ తాను తిరిగేట్టు చేస్తే కాంతివేగంతో ప్రయాణించవచ్చున్న సిద్ధాంతాన్ని ఈయన ప్రతిపాదించాడు. అయితే అంతరిక్షంలో ఉండే మిల్లీసెకండ్ పల్సార్లు ప్రాకృతికంగా లభించే టైం ట్రావెల్ యంత్రాలని శాస్త్రవేత్తలు భావించి పరిశోధనలు చేస్తున్నారు. అయితే ప్రస్తుతం మిల్లీసెకనుకు 1.5మార్లు తిరిగే పల్సార్లే ఉన్నాయి. ఇక వార్మ్‌హోల్స్‌లోంచి ప్రయాణం గురించి కిప్‌థార్న్ పరిశోధనలు చేస్తున్నాడు. కార్ల్‌సాగాన్ రాసిన కాన్‌టాక్ట్ అనే సైన్స్‌ఫిక్షన్ నవల ఈ పరిశోధనల ఆధారంగా రచించిందే. అయితే వార్మ్‌హోల్‌లో ప్రయాణించి కొన్ని మిలియన్ సంవత్సరాల భవిష్యత్తును చేరుకున్నా మళ్ళీ భూమినే చేరడమన్నది కల్పన. ఈ నిజాలకు కల్పనను జోడిస్తే తయారయిందీ సైన్స్‌ఫిక్షన్.

